Regd. No. M. 3152. ప్రతి 3 అణాలు 8-9-50 శుక్రవారం

# జమీన్ రైతు

ఈ వారంలో—
- ఆంధ్ర భవిష్యత్తు అంధకారమే....
- ఆర్. కాదారీల రద్దు....
- వ్యవసాయ సంస్కరణలు....
- హెచ్. యం. రెడ్డి విమర్శ....
- కొరియా యుద్ధం....

సంపుటి 22 | సంపాదకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక 36

# రాష్ట్రపతి ఎన్నికలో నెహ్రూ-పటేల్‌ల మధ్య వచ్చిన అభిప్రాయ భేదాల ప్రత్యక్ష ఫలితాల్లో ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ రద్దు ఒకటా?

## విజయవాడ సమావేశం: రెండు వర్గాల బలాబలాలు: ప్రకాశంగారి వైఖరి

★★★ మా రాజకీయ విలేకరి ★★★

రాష్ట్రపతిగా శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ విజయం పొందాడు.

ఈ స్థానానికి మూడు నామినేషన్లు పడినా, కడకు తీవ్రతరమైనపోటీ టాండన్, కృపలానీ మధ్యనే సంభవించింది. శంకరరావ్ దేవ్ పోటీ నుండి విరమించలేదుగాని, ఆయన విజయానికి ఆయనగాని, ఇతరులుగాని శ్రద్ధగా ప్రయత్నించినట్టు కనపడదు.

1948 అక్టోబరులో డాక్టర్ పట్టాభితో పోటీ చేసి 143 ఓట్ల తేడాతో జారిపోయిన టాండన్, యీదఫా 214 ఓట్ల మెజారిటీతో కృపలానీని ఓడించాడు.

నాసిక్ కాంగ్రెస్ అధ్యక్షపదవికి జరిగినంతటి తీవ్రతరపోటీ, యిదివరకెన్నడూ జరుగలేదు. అసలు ముగ్గురభ్యర్థులు పోటీచేసుకోడమన్నది భారత జాతీయకాంగ్రెస్ యిదివరకెరుగదు.

60 సంవత్సరాల కాంగ్రెస్ చరిత్రలో మూడు సార్లుమాత్రమే కాంగ్రెస్ అధ్యక్షపదవికి పోటీలు జరిగాయి. 1939 లో పట్టాభి, సుభాష్‌చంద్రబోస్‌లమధ్య; 1940 లో ఆజాద్, యం. యన్. రాయ్‌లమధ్య; 1948 లో పట్టాభి, టాండన్లమధ్య పోటీజరిగింది. వీటిలో 1939 పోటీ సిద్ధాంత విభేదముతో తీవ్రతరంగా, జరిగింది. ఆపోటీ పట్టాభి, బోస్‌లమధ్యగాదు; గాంధీజీ-సుభాష్‌లమధ్య జరి



ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ ప్రత్యేకాధికారిగా నియమింపబడ్డ శ్రీ యస్. కె. పాటిల్

గిందనే వాతావరణం ఆరోజుల్లో వుండినది.

ఇలాటిపోటీయే యీసంవత్సరమూ సంభవించిందని కొందరి అభిప్రాయం. ఆనాడు పట్టాభి ఓటమి తనఓటమి అని గాంధీజీ అన్నాడు. కాని యీదఫా అంత బహిరంగంగా ఎవరూ ఎలాటి ప్రకటనలు చేయలేదుగాని, యిది నెహ్రూ, పటేల్ లమధ్య పోటీఅని తేలింది. నెహ్రూ అనుయాయులైన కిద్వాయ్ ప్రభృతులు కృపలానీకి బహిరంగంగా పనిచేయడం, పటేల్ అనుచరులు టాండన్ విజయానికి కృషిసల్పడం బహిరంగంగానే జరిగింది. దీనినిబట్టి కాంగ్రెస్‌ను తమ చేతిలోపెట్టుకోవాలని ఇరువురునాయకులు ప్రయత్నించారనేది స్పష్టంగా అర్థమవుతున్న విషయం.

కాని నెహ్రూ, పటేల్‌లమధ్య అంత తీవ్రమైన, తీరని అభిప్రాయ భేదాలున్నాయంటే లేదనే చెప్పవలసివుంటుంది. నెహ్రూ నాయకత్వాన్ని సర్దారు, సర్దారు సహకారాన్ని జవహరు ఏపరిస్థితుల్లోను విడనాడరనేది వివాదంలేని విషయమని అంతరంగిక రాజకీయాలతో సంబంధమున్న వ్యక్తులు చెప్పడాన్నిబట్టి మనం విశ్వసించవచ్చు.

దేశాన్ని ఎదుర్కొనే అతి ముఖ్యసమస్యల విషయంలో ఒక దృఢమైనవైఖరి నవలంబించడానికి అవకాశమేర్పరచుకోడమే యీ పోటీలోని పరమార్థమని రాజకీయజ్ఞుల వూహ.

ఇలాటి సుహృద్భావంతోనే యీ పోటీలో పటేల్ ప్రభృతులు జోక్యం కలుగజేసుకొన్నా, ఆపోటీ వారిద్దరిమధ్యవున్న దూరాన్ని అధికం చేయవచ్చునని కొందరు రాజకీయవాదులు వూహిస్తూ, వారి వాదనను బలపరచుకొనుటకు నిన్న మొన్న జరిగిన ఆంధ్రకాంగ్రెస్ వ్యవహారాన్ని సూచిస్తున్నారు.

☘ ☘ ☘

ఆంధ్రకాంగ్రెసును రద్దుపరచడంవాలనే కా

—కొరవ 6 వ పేజీలో



రాష్ట్రపతి శ్రీ టాండన్



విరమిస్తున్న రాష్ట్రపతి శ్రీ పట్టాభిసీతారామయ్య

# బొంబయి కార్మికుల సమ్మె న్యాయంగాలేదు

సోషలిస్టుల ఆధిపత్యాన గత 14 తేది ప్రారంభమైన బొంబయి నూలు, బట్టమిల్లుల కార్మికుల సమ్మె యింకనూ కొనసాగింపబడుచున్నది. ఈ సమ్మెలో 59 మిల్లులకు సంబంధించి, 2,25,000 మంది కార్మికులు పనులుమానివేశారు.

కార్మికులు వారికి వచ్చేజీతాలుగాక, గత సంవత్సరంలో మిల్లు స్వంతదార్లకొచ్చిన లాభంలోనుండి మూడు నెలల బోనసు యివ్వవలసిందిగాకోరారు. దానిని కార్మిక వివాదాల ట్రిబ్యూనల్ విచారించి రెండు నెలల బోనసు యివ్వవలసిందిగా తీర్పుచెప్పింది. ఆ బోనసుకూడా యిచ్చుటకొప్పుకొనక మిల్లుల స్వంతదార్లు అప్పిలేట్ ట్రిబ్యూనల్ అనే వున్నత కార్మిక వివాదాల న్యాయస్థానానికి అప్పీలుచేసుకొన్నారు. ఆ న్యాయ స్థానం దీనిపై యింకనూ ఏలాటి అభిప్రాయాన్ని యివ్వలేదు. ఈ పరిస్థితుల్లో యీసమ్మెప్రారంభమైంది.

ఈ కారణాలను గమనించిన తర్వాత, యిది కార్మికుల శ్రేయస్సు, కార్మికుల లాభం కొరకు ప్రారంభింపబడ్డ సమ్మె కాదని; ప్రభుత్వంపై అసంతృప్తిని కల్పించి, తమ నాయకత్వాన్ని సుస్థిరం చేసుకొనుటకు సోషలిస్టులు పన్నిన విషపన్నాగమేనని స్పష్టమౌతుంది.

ఆహార క్లిష్టత, అస్సాం భూకంపం, అధిక ధరలు, యితర రాజకీయ సమస్యలతోను, యీ సమ్మె మూలంగా కార్మికులు పొందే లాభమేమి వుండదుగాని, దేశం గుద్దకవుతో కూడా సంక్షోభ మొందవలసి వస్తుంది.

ఈ 25 రోజుల సమ్మెకే, మిల్లు స్వంతదార్లకు వచ్చే లాభాలలో పోనిందిగాని; కార్మికులు నాలుగు కోట్లకు పైగా నోటీదగ్గర జీతనాలు కోల్పోయారు; దేశం కొన్నికోట్ల గుడ్డను నష్టపోయింది; ప్రభుత్వానికి అనవసరంగా దుర్లభమైన- సమస్య సంప్రాప్తమయింది. ఇవీ యీ సమ్మె మూలంగా కలిగిన ప్రత్యక్ష ఫలితాలు.

ఈసమస్య న్యాయస్థానంలోవుండగా, తాము జోక్యం కలుగజేసుకోలేమని బొంబాయి ప్రభుత్వం స్పష్టంగా చెప్పివేసింది. ప్రభుత్వం యీ పరిస్థితుల్లో యింతకంటే ఏమి చేయగలుగుతుంది?

—కొరవ ఆఖరుపేజీలో

## ఆహ్వానము

కౌమారభృత్య వైద్యశాలా ప్రారంభోత్సవము 14-9-1950 తేదీన పగలు 1 గంటకు టవర్‌హాలుకు యెదురుగనుండు 265 నెంబరు గృహమునందు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారిచే జరుపబడును.

శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి గారు బి. ఏ. అధ్యక్షత వహింతురు.

సాయంకాలం 5 గం॥ కు టౌన్‌హాలులో సభా, పండితో పన్యాసములు జరుగును.

ఎమ్మారు శ్రీనివాసాచార్యులు,

వ్యవస్థాపకుడు - నెల్లూరు.

## బొంబాయి సమ్మె

(మొదటి పేజీకారవ)

ప్రభుత్వ మవలంబించిన యీ నుద్భవ వైఖరి వల్ల, ఒక్క బట్టలమిల్లు కార్మికుల సమ్మెవల్ల మాత్రమే కష్టాలలో పేదిలా పరిష్కరింపబడునట్టు లేదని, సర్వవ్యాపిత సమ్మెమూలంగా ప్రభుత్వాన్ని లొంగదీయవచ్చునని అభిప్రాయంలో ఆగ 31 తేది బొంబాయిలోని అందరు కార్మికులు సమ్మె చేయవలసిందిగా సోషలిస్టుపార్టీ విజ్ఞప్తి చేసింది. కాని యీవిజ్ఞప్తి కార్మికులలో అంత పనిచేయలేదుగాని, ఆ ఒక్క రోజులో కార్మికులు ప్రేలలపైన, ట్రాములు, బస్సులపైన దౌర్జన్యాలు జరపడం, ప్రభుత్వం జోక్యం కలుగచేసుకొని, యీ దౌర్జన్యాల నివారణకు కాల్పులుకూడా సాగించవలసిరావడం, బొంబాయిలో పుద్రిక్త పరిస్థితి ఏర్పడడం జరిగింది.

ఈ విషాద సంఘటనలకు ఏవారైనా సోషలిస్టుపార్టీ బాధ్యత వహించవలసి వుంటుందిగాని, ప్రభుత్వంగాదు. ఇలాటి బాధ్యతారహిత సంఘటనల మూలంగా, సోషలిస్టులు వున్న కొద్ది పలుకుబడిని, అభిమానాన్ని కోల్పోతారుగాని, పెంపొందించుకోలేరు.

ఈ సమ్మె సోషలిస్టులు రాజకీయంగా బలపడుటకు పన్నిన పన్నాగమైనా, మధ్యలో నలిగి చస్తున్నది కార్మికులు, దేశము. ఈ వాదం వుక్రేకము, ఆందోళనతో కార్మికులు వుద్యోగంగా సమ్మె సాగించవచ్చుగాని, రేపు బాధపడు నప్పుడు, వారు తప్పక, తాము చేసినదానికి పశ్చాత్తాప పడగలరు. ఈ సమ్మె మూలంగా కార్మికులు పోగొట్టుకునే జీతాలు, నష్టపడేకుద్దీ యీ సమస్యలు, రేపు ప్రజల యోగక్షేమాలకు బాధ్యత వహించే ప్రభుత్వానికి క్లిష్టం కాగలవుగాని, సోషలిస్టులకుగాదు. మా సంపూర్ణసానుభూతి ఎప్పుడూ కార్మికులపట్లనే ఉంటుంది. కార్మికుల యోగక్షేమాలే మేము ఎక్కువ ముఖ్యంగా ఎంచుతాము. కానీ ధర్మబద్ధంగా నడుచుకోక కేవలం కొన్ని రాజకీయపార్టీలకు పావులుగా కార్మికులు చెడుదారిపట్టడం శ్రేయస్కరంకాదు. అందువల్ల తాము నష్టపడటమేగాక దేశమంతా సంక్షోభంపాలవుతుంది.

ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వం వెంటనే జోక్యం కలుగచేసుకొని సమ్మె వెంటనే ముగింపు చేయుటానికి పూనుకోవాలి. పరిస్థితులు విషమించకుండా దేశక్షేమాన్ని కాపాడవలసినబాధ్యత కార్మికులపైనకూడా ఉన్నది.

---

## యుద్ధపురాణం

[6వ పేజీ కారవ]

తెలుసుకోవచ్చు. ఈ మాటాల్లు పలుకుతూనే ట్రూమన్ 'భాగ్యశక్తి', అమెరికా అర్థికబల స్తోమతలను గురించి అవి 'కాపడతారేమో?' అని రష్యాను బెదరించారు.

బహుశా కొరియా యుద్ధంలో అమెరికా దెబ్బతినిన పిమ్మట ఆవిధమైన అపోహ కలుగకుండేమోనని ట్రూమన్ ఊహ కాబోలు!

★

### పోహాంగ్ పతనమైంది!

అనుకున్నట్లే అయింది. టోకియోనుంచివచ్చిన తాజావార్తల ప్రకారం కొరియా తూర్పుతీరంలోని పోహాంగ్ రేవు ఉత్తర కొరియాసేనల స్వాధీనమైంది. ఇంకొక కీలక పట్టణం యంగ్ చాన్ కూడా వారి వశమైంది. ఇది రైలు మార్గాలకు, రాజబాటలకు కూడలి. తేగూకుసమీపంలో ఉండి వున్నది.

# ★ ముఖ్యవార్తలు ★

### భద్రతాసంఘం

సెప్టంబర్ ఒకటో తేదీనుండి బ్రిటిష్ ప్రతినిధి గ్లాడ్విన్ జెబ్ అధ్యక్షతన భద్రతాసంఘం సమావేశమవుతున్నది. జేకబ్ మాలిక్ అధ్యక్షతపదవి ముగిసిన మరునాడే భద్రతాసంఘానికి దక్షిణ కొరియా ప్రతినిధి మరలా హాజరైనారు. ఉత్తర కొరియా ప్రతినిధినికూడా ఆహ్వానించాలనే రష్యా ప్రతిపాదన త్రోసివెయ్యబడింది.

### బ్రిటన్‌లో నిర్బంధసైనిక సేవ కాలపరిమితి

బ్రిటన్‌లో నిర్బంధసైనిక సేవ గడువు 1½ సం॥ మునుండి 2 సం॥ లకు పెంచబడింది. దీనిఫలితంగా వచ్చే 6 నెలలలో 77 వేలమంది సైనికులు అదనంగా బ్రిటిష్ సాయుధబలాలలోకి రాగలరట. వీరిలో 55 వేలు సైన్యంలో, 18 వేలు విమానశాఖలో, 4 వేలు నౌకాశాఖలో వుంటారట.

### కెయిరోలో విమానప్రమాదం

కెయిరోలో బయలుదేరి రోముకు వెడుతుండిన ఒక విమానం ఆగస్టు 31 ఉదయం కూలిపోవటంవల్ల 48 మంది ప్రయాణీకులు, 7 గురు వైమానికులు మరణించారు, మరణించిన వారిలో 8మంది భారతీయులు, ఒక ఈజిప్టు రేవు సినిమానటి, కొందరు మిత్రరాజ్యసమితి ప్రతినిధులు, వ్యాపారస్థులూ ఉన్నారు. ప్రమాదానికి కారణం పరిశీలిస్తున్నారు.

---

అమెరికా రక్షణ కేంద్రానికి ఆయువుపట్టయిన తేగూపట్టణం చక్రబంధంలో పడిపోయింది. రాకపోకలన్నీ విధ్వంసమైపోవటంవల్ల ఈశాన్యరంగంలోని పరిస్థితి అయోమయంగా వున్నది.

యుద్ధగమనం ఈ ఉత్తరకొరియాకే అనుకూలంగా వున్నది.

### ఆంధ్ర ఆస్థానకవి

శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారిని తెలుగు ఆస్థానకవిగా మద్రాసు ప్రభుత్వం నియమించినట్లు ప్రకటించారు.

---

### వేటూరి ప్రభాకరుని అస్తమయం!

— ● —

'జగమెరిగిన బ్రాహ్మణుడు' శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ఆగస్టు 29 తేది, తమ 63 వ ఏట తిరుపతిలో కీర్తిశేషులైనారు. శ్రీ శాస్త్రిగారు సంస్కృత ఆంధ్రభాషలలో పండితుడు. మంచి కవి, దక్షిణాదివిమర్శకుడు, అన్నిటికంటె మిన్నగా అద్భుతమైన పరిశోధకుడు.

వీరి నిర్యాణంవల్ల ఆంధ్రులు ఒక మహనీయుని కోల్పోయినారు.

తమ పరిశోధనవల్ల ప్రభాకరశాస్త్రిగారు విదిగ్ధంతంచేసిన ముఖ్యవిషయాలలో ఒకటి — పూర్వం ఆంధ్రవచనరచన వ్యాపారికి భావయందే సాగిందని తెలుసుకోటం.

---


## ఈనెల 15 తేదినుండి ఆంధ్రదేశమందలి ముఖ్యకేంద్రాలలో

నెల్లూరు శ్రీ వినాయకసినిమాలో విడుదల



యమ్. బి. ప్రొడక్షన్సువారి

ప్రశస్త పౌరాణిక చిత్రము

# మాయా రంభ

అంజలిదేవి - టి. వరలక్ష్మి - సౌదామిని - యన్. టి. రామారావు - శివరావు - రఘురామయ్య

నటించిన తెలుగుచిత్రము

డైరెక్టర్ :
టి. పి. సుందరం

★

❊❊❊ చమ్రియావారి విడుదల ❊❊❊


Printer Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 170 Thipparajuvari Nellore. St.